


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 24 నవంబర్ 2024 6 పేజీలు




# దౌర్జన్యంగా రోడ్డు కబ్జా



- కాలనీవాసులకు... రైతులకు ఇబ్బందులు
- లింగాపూర్ శివారులో 137 సర్వేనెంబర్ ప్రక్కన రోడ్డు అక్రమణ



**సూర్య కామారెడ్డి**

గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులకు అటువైపు వ్యవసాయ భూములు ఉన్న రైతులకు ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కబ్జా చేసి రైతులకు కాలనివాసులకు చుట్టూ నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులోగల 137,138 సర్వే నంబర్లలో ఆనుకొని ఉన్న రోడ్డును దౌర్జన్యంగా కొందరు వ్యక్తులు ఆక్రమించి పెన్సింగ్ చేసి చుట్టూ సిమెంటు స్తంభాలు పాతి ఇనుప కంచను ఇటీవల ఏర్పాటు చేశారు. లింగాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది గత నెల 26న దౌర్జన్యంగా రోడ్డును అక్రమించి ఫెన్సింగ్ చేశారు. దీని ప్రక్కనే ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 137,138 భూ యజమానులు ఈ మేరకు కామారెడ్డి తహసిల్దార్ కు దేవునిపల్లి పోలీసులకు కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.దౌర్జన్యంగా తమ వెంచర్ పక్కనే ఉన్న రోడ్డును ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. కబ్జా చేసిన రోడ్డులోని ప్రతిరోజు మధ్యాహ్నం సాయంత్రం పూట అసాంఘిక కార్యక్రమాలు మద్యం సేవిస్తూ నాన హంగామా సృష్టించడంతో పక్కనే ఉన్న ఇండ్లవారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తాగిన మైకంలో ఇష్టమొచ్చినట్లు బూతు మాటలు మాట్లాడుతూ హంగామ చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా రోజు ఇదేత తంగం కొనసాగుతుంది. అటువైపు వెళ్లే రైతులకు కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డును ఆక్రమించడంతో పాటు అల్లరిమూకలుగా ఏర్పడి మద్యం సేవిస్తూ అడ్డగా మార్చుకొని ఇష్టానుసారంగా వ్యవహరించడంతో పాటు రోడ్డుపైనే కుర్చీలు వేసుకొని దర్జాగా కూర్చొని మద్యం సేవించడం తో కాలనీవాసులు తీవ్రభయా ందోళనకు గురవుతున్నారు. సుమారుగా కిలోమీటర్ రోడ్డును ఆక్రమించి ఇరువైపులా రాకపోకలకు సాగించకుండా రాళ్ళను అడ్డంగా వేసి ఇనుప కంచ ను ఏర్పాటు చేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించడ ంతోపాటు అటువైపు వెళ్లే ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపించారు. వీరిపై రెవెన్యూ పోలీస్ మున్సిపల్ శాఖల అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోకపోకపోవడంతొ కాలనీవాసులకు అధికారులు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు దీనిపై వెంటనే అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. యధావిధిగా రోడ్డు ఉండే విధంగా అధికార (మిగతా 2లో)



### ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ సర్వేను పరిశీలించిన

# కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ సర్వేను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. శనివారం జక్రాన్ పల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పైలెట్ సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను



ఆన్లైన్ ద్వారా సంబంధిత యాప్ లో నమోదు చేస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీ లన చేశారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తు దారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదా రులు సొంత స్థలం కలిగి ఉన్నారా ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్క గృహమా తదితర అంశాలను పరిశీలిస్తూ ఆన్లైన్ (మిగతా 2లో)

### అందరి సహకారంతో

# కామారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధి

## - జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్

**సూర్య కామారెడ్డి బ్యూరో**

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమిష్టి సహకారంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షెట్కర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిర ంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎం.పి. మాట్లాడుతూ, 18వ లోకసభ ఏర్ప డిన తర్వాత మొట్ట మొదటి సారీగా దిశ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నిర్వహించు కోవడం జరిగిందని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించా లని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు. అవ సరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమ కూర్చడం జరుగుతుం దని తెలిపారు. దిశ సమావేశంలో వ్యవసాయం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమం, పౌరసరప రాలు, ఉద్యాన పట్టు పరిశ్రమ, గనులు భూగర్భ శాఖ, సివిస్సి, పురపాలక, నీటి పారుదల, మార్కెటి ంగ్, విద్యుత్, గ్రామీణ (మిగతా 2లో)



# ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేసిన ఆర్డిఓ మన్నే ప్రభాకర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని శనివారం ఆర్డిఓ మన్నె ప్రభాకర్ తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ తనిఖీ చేశారు, ఆధార్ కార్డుల విషయంలో 10 సంవత్సరాలు దాటిన వారు అందరు అబ్డేట్ చేసుకొని ప్రభుత్వ కార్యాలయాలకు పని తగ్గించే విధంగా చూడాలని ఆధార్ కార్డు సిబ్బంది అబ్ డేట్‌కు సహకరించాలని కోరారు ఈ కార్య క్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీని వాస్ తో పాటు ఆధార్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ఆరోపణ

సూర్య కామారెడ్డి



కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుగోడలా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డినిలుస్తున్నంని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అన్నారు.కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వసతులు ఉన్న కామారెడ్డి నియోజకవరానికి రావలసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఈరోజు జుక్కల్ కి తరలి వెళ్ళిపోయింది .రాష్ట్రంలో 13 నర్సింగ్ కాలేజీలు రాగా కామారెడ్డికి నీ వైఖరి వల్ల రాలేదు.ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఎంతో కష్టపడి కామారెడ్డి అభివృద్ధికి నిధులు తీసుకువస్తే దానిపై కూడా విజిలెన్స్ వారికి ఫిర్యాదులు చేసి తెచ్చిన అభివృద్ధి పనులను అడ్డుకోవడం చేస్తున్నావ్నిజామాబాద్ ఆర్మూర్ లో గెలిచిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలతో కలిసి అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నారు .ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించినా అని. నీ మొనార్కిజం నీ సైకో శాడిస్ట్ చేష్టల వల్ల, కామారెడ్డి నియోజకవర్గం ప్రభుత్వ అధికారులు కూడా విసిగి వేసారి ట్రాన్స్ఫర్ చేయించుకుంటున్నారు. సెలవులపై వెళ్ళిపోతున్నారు. దీంతో కొత్తగా ఎవరైన అధికారులు రావడానికి కూడా జంకుతున్నారు.టీవీ ఇంటర్వ్యూలలో మైకులు పట్టుకుని అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం అని ఉపన్యాసం దంచే నీవు..డిగ్రీ కాలేజీ భూములలో అవినీతిచేసి అన్యక్రాంతం చేశావు.అరోరా కాలేజీ వారికి అప్పనంగా 26 ఎకరాలు అందించావు దానిపై వారు 17 కోట్ల అప్పు చేశారు. వాళ్ళు దోచింది ఎంత నీకు ఇచ్చింది ఎంత?నీకు దమ్ముంటే కాలేజీ భూముల అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమేనా నిన్ను గెలిపించిన కామారెడ్డి ప్రజలు ఈరోజు బాధపడుతున్నారు. రేవంత్ రెడ్డి ని గెలిపించుకుంటే రాష్ట్రంలోనే కామారెడ్డి అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంటుండే అని వాపోతున్నారు.నీ సొంత నిధులు 150 కోట్లతో అభివృద్ధి చేస్తానని అబద్ధపు ప్రచారాలు చేసి గెలిచి కామారెడ్డి ప్రజలను నట్టేట ముంచినవ్..గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న CMRFచెక్కులను షబ్బీర్ అలీ ఎంతో కష్టపడి 300 చెక్కులు మంజూరు చేయిస్తే ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు నేనే పంచుతా అని సీఎం ఆఫీసులో ధర్నాకు కూర్చున్నావు.మా నాయకుడు పెద్ద మనసు చేసుకొని చెక్కులు ఎవరు పంచితే ఏమి? నియోజకవర్గ ప్రజలకు మేలు జరగాలని అన్నారు.కామారెడ్డి ప్రజలు ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎంపీ ఎన్నికల్లో బిజెపికి ఆధిక్యం ఇచ్చారు. విద్యాసంస్థలు, సాగునీరు, తాగునీరు, ఇండస్ట్రీలు, ప్రాజెక్టులు కామారెడ్డికి రావాలంటే ముఖ్యమంత్రి అత్యంత సన్నిహితులు నాయకుడు షబ్బీర్ అలీ ద్వారానే సాధ్యంకామారెడ్డి మేధావులారా విద్యార్థులారా నాయకులారా ప్రజలారా ఇప్పటికైనా ఆలోచించండి ఈరోజు ప్రోటోకాల్ కావాలా అభివృద్ధి కావాలా స్థానిక ఎన్నికల్లో మా సత్తా ఏంటో చాటుతాం మీ సొంత నిధులతో చేస్తానన్న అభివృద్ధి ప్రజలే నిన్ను నిలదీసి గ్రామంలో రాకుండా అడ్డుకునే రోజులు దగ్గరపడ్డాయి.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్ర కాంత్ రెడ్డి. కాంగ్రెస్ కమిటీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు. భీమ్ రెడ్డి. కారంగుల అశోక్ రెడ్డి. గాల్ రెడ్డి. మోహన్ రెడ్డి. గోనె శ్రీనివాస్. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు. గూడెం శ్రీనివాస్ రెడ్డి. యాదవ రెడ్డి. నాసిలాల్ నాయక్. గుడుగులశ్రీనివాస్. సుతారి రమేష్ . పల్లె రమేష్ గౌడ్ అనంతరెడ్డి.. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. కౌన్సిలర్ సలీం. అంజద్. పాత శివ కృష్ణమూర్తి. జూలూరి సుధాకర్. సుదర్శన్. తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ 500 రూ. ఖాతాలో పడడంతో సంబరాలు

సూర్య, బోధన్



బోధన్ నియోజకవర్గం సాలుర మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి మండల రైతులు పాలాభిషేకం చేశారు. సాలూర మండల కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు నిర్వహించిన పాలాభిషేకం తో పాటు టపాసులు కాల్చి తమ సంతోషాన్ని వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లె రమేష్ మాట్లాడుతూ., కాంగ్రెస్ హయాంలో సన్న రకం వరి పంటకు క్వింటాలుకు 2,300 రూపాయలతో పాటు బోనస్గా 500 రూపాయలు రైతుల ఖాతాలో వేయడం జరిగింది మరియు రైతుల కృషి సంక్షేమం కొరకు ప్రతి నిమిషం ముఖ్యమంత్రి అండగా ఉండడం మాకు ఎంతగానో సంతోషాన్ని ఉత్సాహాన్ని కల్పిస్తుందని ప్రతి వ్యవసాయదారులకు ఆనందాన్ని కలిగే అంశాలపై మా నాయకులు ఉంటారని అదేవిధంగా కూరగాయలు పండించే రైతులకు షెడ్ నిర్మాణం కొరకు రైతులకు సబ్సిడీ ఇప్పించటానికి ప్రయత్నం కూడా కృషి చేస్తున్నట్టుగా తెలియపరచడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రైతులతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను వివరించిన సాంస్కృతిక శాఖ బృంద సభ్యులు

సూర్య- బిక్కనూర్



రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా నేపథ్యంలో ప్రజా పాలన దినోత్సవాల్లో భాగంగా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం కళాజాత బృంద సభ్యులు ప్రజలకు ప్రభుత్వం నుండి అందుచున్న పథకాలను తమ ఆటపాటలతో వివరించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్, రైతు రుణమాఫీ, వరి ధాన్యానికి బోనస్ ఇతర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ కళాజాత బృంద సభ్యులు మహేందర్, విట్టల్ రెడ్డి, నాగరాజు, ప్రశాంత్, కాశీరాం, సవిత, లతా, పోశెట్టి పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## పర్యావరణంపై చెడు ప్రభావం

సూర్య మోర్తాడ్

వర్షాకాలం వరి కోతలు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో పంట పొలాల్లో వరి కొయ్యలను కాల్చకూడదని, దీని వల్ల పర్యావరణం పై చెడు ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని, మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ ప్రకటనలో తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటన వివరాలు ఈ విదంగా ఉన్నాయి. మండల కేంద్రంతో పాటు పరిధి గ్రామాల్లో వరి కోతలు చివరి దశకు చేరుకున్నాయి. ప్రతి రైతు వరి పంట కోయగానే వరి కొయ్యలకు నిప్పు పెడతారు. వరి కొయ్యలు కాలిన అనంతరం దాని ద్వారా ఏర్పడే బూడిద మళ్ళీ వేసే వరి పంటకు ఎరువుగా ఉపయోగపడుతుందని రైతుల నమ్మకం. ఇలా చేయడం వల్ల లాభం కంటే నష్టమే అధికశాతం ఉంటుందని హరీష్ ప్రకటనలో స్పష్టం చేశారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల నెలతో పాటు మట్టిలో ఉండే సూక్ష్మజీవులు అంతరించిపోతాయని తెలిపారు. అంతేగాకుండా విలువైన పోషకాలు ఆవిరయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. మట్టికి పట్టుకొని ఉండే తేమ గుణం తగ్గిపోయే ప్రమాదముందన్నారు. ఇలాకాకుండా ఎస్ ఎస్ పి లాంటి ఎరువులను ఉపయోగించి వరి కొయ్యలను పొలంలో కుళ్ళిపోయేలా చేసినట్లయితే భూసారం పెరిగి మంచి దిగుబడి పొందవచ్చని రైతులకు సూచించారు. రైతులకు పంటల సాగు పై ఎలాంటి సందేహాలు ఉన్న స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారులను లేదా మండల వ్యవసాయ కార్యాలయం లో సలహాలు, సూచనలు రైతులు పొందవచ్చని ప్రకటనలో హరీష్ తెలియజేశారు.

## త్రిలింగ రామేశ్వర ఆలయంలో మాజీ జెడ్పిటిసి ప్రత్యేక పూజలు

సూర్య నాగిరెడ్డి పేట్

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు గ్రామ శివార్ లోని మంజీరా నది ఒడ్డున వెలసిన మహిమాన్విత త్రిలింగ రామేశ్వరాలయాన్ని శనివారం స్థానిక మాజీ జెడ్పిటిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీరామ లక్ష్మణులు ఆంజనేయుడు స్థాపించిన శివలింగాలను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని ఆయన త్రిలింగ రామేశ్వరాలయ చరిత్రను వివరించారు కార్తీక మాసంలో శ్రీలింగ శ్రీ లింగ శైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్య క్షులు కొమ్మ దత్తు శ్రీనివాస్ ఆలయ పురోహితులు మల్లికార్జున్తో పాటు తదితర గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు



## బిజెపి విజయంతో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్న ఎల్లారెడ్డి బిజెపి నాయకులు

సూర్య ఎల్లారెడ్డి



శనివారం జరిగినటువంటి ఎన్నికల ఫలితాలలో మహారాష్ట్రలోని ఎన్డీఏ కూటమి మంచి మెజారిటీని సాధించి అధికారంలోకి వస్తున్న శుభ సందర్భంగా ఎల్లారెడ్డి బిజెపి మండల కార్యలయం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది,ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు బత్తిని దేవేందర్, సీనియర్ నాయకులు నక్కా గంగాధర్, బిజెపి మండల అధ్యక్షులు నర్సింలు, మండల ప్రధానకార్యదర్శి నరేష్ పీకే, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్, బిజెపి ఉపాధ్యక్షులు బద్దుల రాములు,బిజెపి నాయకులు సాయిరెడ్డి, లక్ష్మారెడ్డి, గజానంద్, ఓబీసీ పట్టణ సీనియర్ నాయకులూ శివ, వంగపల్లి కాశీనాథ్,గుప్తా ప్రతాప్ తదితరులున్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఎంపీ

సూర్య, లింగంపేట్



లింగంపేట్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖదీర్ను శనివారం జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ షెట్కర్ పరామర్శించారు. లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఖదీర్ అనారోగ్యానికి గురి కావడంతో ఎంపీ లింగంపేటలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు.వీరి వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలా శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి,ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,దిశ కమిటీ సభ్యుడు రాజు దేశ్ముఖ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరత్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కాశీరాం,దూరిశెట్టి అశోక్, ఏదుల్,కౌడ రవి,ఇమామ్,చింతల రాజు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బీజేపి నాయకులు సంబరాలు

సూర్య మాక్లూర్



మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి మహాయుతి ఘన విజయం సాధించడంతో మాక్లూర్ లో బీజేపి నాయకులు సంబరాలు చేసుకున్నారు.టపాసులు కాల్చి,మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్, అనిల్,సంతోష్,ఓడ్డేన్న,రవి,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

సూర్య రెంజల్

అనుమతులు సరిగా లేకుండా అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక టిప్పర్ పట్టుకు న్నట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలి పారు. శనివారం మండలంలోని వీరన్న గుట్ట ప్రాంతంలో తరలి వెళ్తున్నటువంటి ఇసుక టిప్పర్ ను పట్టుకొని రెంజల్ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. సిద్ధపూర్ నుండి నిజామాబాదుకు పర్మిట్ ఉన్నప్పటికీ అక్రమంగా నవీపేట్ మండలానికి తరలిస్తుండడంతో పట్టుకు న్నట్లు తహసీల్దార్ తెలిపారు. అధికారులను తప్పుదోవ పట్టించడంతో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## విద్యార్థులకు స్కూలు బ్యాగుల పంపిణీ

సూర్య రాజంపేట



ఇండియన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవోసంస్థ ఆధ్వర్యంలో స్కూలు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు . రాజంపేట మండలంలోని తలమడ్ల ప్రాథమిక పాఠశాల ఏం పి పి యెస్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లతో పాటు 8నోట్ బుక్స్ డ్రాయింగ్ బుక్ ,జామెటరీ బాక్స్ ,కలర్ పెన్సిల్స్ ,స్లీట్ పెన్నులు మొదలగునవి ఒక సంవత్సరమునకు సరిపడ మెటీరియల్ డొనేట్ చేయడం జరిగింది . పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను అందించిన ఇండియన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎన్జీవోసంస్థ ప్రతినిధులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలా ఐడిప్ ప్రతినిధులు సంజయ్, రమ , రాజేష్.నాగరాజుఎం ఇ ఓ పూర్ణచంధర్ , పాఠశాల సిబ్బంది రమేష్ కుమార్ , కవిత , గంగమోహన్, దుర్గాప్రసాద్, రజిత. పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు ఆలస్యానికి రేవంత్ రెడ్డే కారణం

**- మరో యుద్దానికి మాదిగ జాతిని సిద్దం చేస్తాం**

**-జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పద్మారావు మాదిగ**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే హక్కు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని గత ఆగష్టు 1 న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటి వరకు తెలంగాణ లో అమలు కాక పోవడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే కారణం అని కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామెల్ అన్నారు, కామారెడ్డి జిల్లా ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో %శ్రీ% ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామెల్ హాజరయి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయ డంలో తెలంగాణను దేశంలో మొట్టమొదటి స్థానం లో నిలబెడతానని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే శాసనసభలో ప్రగల్భాలు పలికిన




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అమలు చేయకుండా కమిటీ లు, కమీషన్ ల పేరుతో కాలయాపన చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు మాదిగలు ముప్పై ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసి వర్గీకరణ సాధించుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో అమలు చేయకుండా 1162 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి మాదిగ జాతికి తీరని ద్రోహం చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గుర్తుచేశారు. ఎలాంటి మాటలు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధి ప్రదర్శించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు లోకి తీసుకు వచ్చిన మొదటి రాష్ట్రం గా హర్యానా ను నిలబెట్టిన ముఖ్య మంత్రి నయాబ్ సింగ్ సైనీ నిబద్ధత కలిగిన నాయకుడు అని ఆయన కు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు మాదిగ మాట్లాడుతూ ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని కోరారు. ఇంకా కాలయాపన చేస్తూ రేవంత్ రెడ్డి మోసాల చరిత్ర తిరగరా యాలను కుంటే,మాదిగల ది త్యాగాల చరిత్ర అనే విషయం మర్చిపోవద్దనిఅన్నారు. ఈ సమావేశం లో సీనియర్ నాయకులు బట్ట వెంకటరాములు మాదిగ, ,సట్టిగారి లక్ష్మి మాదిగ, బాలరాజు మాదిగ, లావణ్య మాదిగ, పరువయ్య మాదిగ, శివానందం మాదిగ, రాజు మాదిగ తొంట సాయిలు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయపోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**- ప్రిన్సిపల్ గాంధీ**

**సూర్యఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో పిజిటి బొటనీ బోధించేందుకు ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 25వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గాంధీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ బొటని లో పీజీ మరియు బీఈడీ చేసిన వాళ్ళు దీనికి అర్హులని అన్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోధించాల్సి ఉంటుందనిఅన్నారు. ఆసక్తిగలఅభ్యర్థులు ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ గాంధీ తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య బీర్కూరు**



మండల కేంద్రంలో శనివారం సాయంత్రం బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల బిజెపి మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు నాగేళ్ల సాయికిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ కూటమి ఎన్ని కుట్రలు చేసినా మహారాష్ట్ర ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారని, దేశంలో కాంగ్రెస్ కి స్థానం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరుగొండ, బసవరాజ్, సాయిబాబా, పండరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండల కేంద్రం లోని ప్రైవేటు పాఠశాలలను శనివారం ఎంఈవో భాస్కర్ రెడ్డి తనిఖీ చేశారు. కేరళ స్కూల్, శ్రీ సాయి స్కూల్ లను ఆయన సందర్శించి పాఠశాలల రిజిస్టర్‌లను, పాఠశాలల్లో బోధన చేసే ఉపాధ్యాయుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేరళ, శ్రీ సాయి ప్రవేట్ పాఠశాలలు భవన , మౌలిక వసతులను మెరుగుపరుచుకోవాలని , విద్యార్థుల భద్రత చర్యలు తీసుకొని విద్యా సామర్థ్యాలు మెరుగుపరచుకొవాలని, విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల జిమ్మీ ఉన్నారు.

## కూతుళ్ళ పెళ్లిళ్లకు చేసిన అప్పులు భారమై అటెండర్ ఆత్మహత్య

**సూర్య కామారెడ్డి**



కూతుళ్ళ పెళ్లిళ్లకు చేసిన అప్పులు బారమై ఓ అటెండర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. సదాశివ నగర్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన తండా లింగం 45 తాడ్వాయి తాసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్నాడు. లింగం కు ముగ్గురు కుమార్తెలు కాగా ఇద్దరు కుమార్తెల పెళ్లిళ్లు చేశాడు. పెళ్లిళ్ల కోసం చేసిన అప్పుల కారణంగా జీవితం పై విరక్తి చెంది గ్రామ శివారులో చెట్టుకూరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య సాయవ్వ ఫిర్యాదు మేరకు సదాశివ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఘనంగా జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకున్న మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గడ్డం హిందూ ప్రియా జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికుల సమక్షంలో గడ్డం హిందూ ప్రియా కేక్ కట్ చేసికార్మికులకు తినిపించారు. ఈ సందర్భంగా ఘనంగా జన్మదిన ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులతోటి జన్మదినోత్సవ కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆమె అన్నారు పేద కార్మికులు ఆధ్వర్యంలో జన్మదినాన్ని జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తొ పాటు మున్సిపల్ సిబ్బంది తోటి కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సెంటర్లను, పరిశీలించిన ఆర్డిఓ మన్నె ప్రభాకర్.

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఆవరణలో గల ఆధార్ కేంద్రాన్ని శనివారం నాడు ఆర్డీవో మన్నే ప్రభాకర్ తనిఖీ చేశారు. నూతనంగా నమోదు చేసుకునే వారి వివరాలు గాని, మార్పులు చేర్పులు చేసుకునే వారి వివరాలు గాని తప్పులు లేకుండా నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ఆధార్ కేంద్రానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని 243,245, 250 పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటరు జాబితా నమోదు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో గొడవ పడిన విద్యార్థులకు కౌన్సిలింగ్

**- డీఎస్పీ కార్యాలయంలో జీవధాన్ పాఠశాల యాజమాన్యంకు కౌన్సిలింగ్**

**- డి.ఎస్.పి చొరవ తో సమసిన జీవధాన్ పాఠశాల వివాదం.**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జీవధాన్ పాఠశాలలో శుక్ర వారం విద్యార్థుల మధ్య గొడవ జరిగినట్లు శనివారం ఒక దిన పత్రికలో వార్త రావడంతో వెంటనే స్పందించి డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్,సబ్ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ లు జీవదాన్ పాఠశాలకు వెళ్లి పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి, పదవ తరగతి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి విద్యార్థులకు స్నేహభావంగా ఉండాలని, విద్యార్థులు ఒకరికి ఒకరు ఆ లింగనం ఇప్పుడు నువ్వు చేసుకున్నారు, గొడవ పడిన విద్యార్థులు ఒకరికొకరు క్షమాపణ చెప్పుకొని అందరూ కలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునారవృతం కావద్దని విద్యార్థులకు ఫ్రెండ్లీ పోలీసులు సూచించారు. అనంతరం మధ్యాహ్నం డిఎస్పీ కార్యాలయంలో జీవదాన్ పాఠశాల యాజమాన్యంతో డి.ఎస్.పి శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్, మండల విద్యాభివృద్ధి అధికారి వెంకటేశం లు కలిసి జీవదాన్ పాఠశాల యాజమాన్యం తో చర్చించారు. ఇలాంటి వివాదాలు విద్యావ్యవస్థలో రాకుండా చూడాలని జీవదాన్ ప్రిన్సిపల్ కు డిఎస్పి శ్రీనివాసు లు,మండల విద్యాధికారి వెంకటేశం పలు సూచనలు చేశారు. ఇకపై ఎలాంటి గొడవలకు తావు లేకుండా తమ పాఠశాలలో చదివే విద్యార్థులందరిని సమానంగా చూస్తామని ఎలాంటి వివాదాలు రాకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని జీవదాన్ పాఠశాల ప్రిన్సిపల్ పోలీసులకు విద్యాధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జా మహేష్, మండల విద్యాధికారి వెంకటేశం జీవదాన్ పాఠశాల యాజమాన్యం,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మె సైరన్ ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

**సూర్యలింగంపేట్**



తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సమగ్ర శిశు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాధికారి షౌకత్ అలికి సమ్మె నోటీసు ఇచ్చారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్చలకు పిలిచి ఇచ్చిన హామీలను 15 రోజుల్లో నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి సంపత్,నాయకులు రోబో శ్రీను,రాము,శైలజ, గణేష్,లింగం,శాంభవి,సుప్రియ, అజీమ్,దినేష్,కాళిదాసు, సాయిరెడ్డి, శంకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి పేదవాడికి వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల మహిళ సంఘం నాయకు రాలు సత్తేక్క డిమాండ్ చేశారు. కాగా పి ఓ డబ్ల్యూ, పి వై ఎల్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోర్తాడ్ లో గోడ పోస్టర్లను ఆవిష్క రించారు. కార్యక్రమం అనంతరం విలేకర్ల సమావేశంలో సత్తేక్క మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం మాత్రం పేదలకు అందడం లేదన్నారు. ఆసుపత్రుల పని తీరులో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. దింతో పేదవారికి ప్రభుత్వ వైద్య సేవలు అందక పోవడం వల్ల ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక డబ్బులు చెల్లించి ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇదిలావుండగా గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవం కోసం వెళ్ళడానికి ఇష్టపడటం లేదన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం సంభంధిత శాఖ అధికారులు చొరవచూపడం లేదన్నారు. ఇక ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పేదవాడికి అందని ద్రాక్షల మారిందన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం కోసం వెళితే రక్తపరీక్షలు, తదితర పరీక్షల పేరిట డబ్బులు దండుకొంటున్నారని స్పష్టం చేశారు. ఇటు ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం దొరకక అటు ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక డబ్బులు చెల్లించలేక సామాన్య ప్రజలు నలిగి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం దొరికితే ప్రైవేట్ ఆసుపత్రులకు ఎందుకు వెళతారని ప్రశ్నించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజు నియంత్రన చేపట్టాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇట్టి సమస్యల పై నిరసనలు, ధర్నాలు చేపట్టనున్నట్లు సత్తేక్క తెలిపారు. ఈ కార్యక్రమం లో జమున, మమత, అదిమి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టలల్లో విద్యార్థులపై చలి పంజా

**- ప్రారంభమైన చలి తీవ్రత, కప్పుకోవడానికి రగ్గులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు రగ్గులు, స్వేటర్లు పంపిణీ చేయాలి**

**- (ఏ.ఐ.ఎస్.బి ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని సంక్షేమ వసతి గృహల్లో విద్యార్థులకు అందించే రగ్గులను రాష్ట్ర ప్రభుత్వం ఇంకా పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులు చలి బారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని (ఏ.ఐ.ఎస్.బి) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వాలు మారిన, అధికారులు మారిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మాత్రం తిప్పలు తప్పడం లేదని ఆయన అన్నారు. ఒక వైపు సరైన వసతులు లేని అద్దె భవనలలో హాస్టల్ నిర్వహణ కొనసాగుతు ఉంటే వాటికీ సరిఅయిన కిటికీలు,తలుపులు లేకపోవడంతో చలి నుండి విద్యార్థులు నరకాయతన అనుభవిస్తున్నరాని ఆయన పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రగ్గులను పంపించడంలో అలసత్వం వహించడం వలన విద్యార్థులు రాత్రి సమయంలో ఇబ్బంది లకు గురవుతున్నారని, పేద విద్యార్థులంటే రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూపో లేదా వారికీ ఓటు హక్కు లేదనే కారణమో తెలియదు కానీ విద్యార్థులకు అందించే మౌలిక సదుపాయల కల్పన పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంపై విద్యార్థుల తల్లిదం డ్రులు మండిప డుతున్నారని ఆయన అన్నారు. విద్యార్థులకు 2019 లో నాణ్యత గల రగ్గులను ప్రభుత్వం పంపిణీ చేసింది అప్పటి నుండి ఇప్పటి వరకు నాసిరకమైన పలుచని రగ్గులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. చలి నుండి విద్యార్థులు రక్షణ పొందేందుకు క్వాలిటీ కలిగిన రగ్గులతో పాటు స్వేటర్లను పంపిణీ చేయాలి మరియు కిటికీలు, డోర్లు లేని పాత బిల్డింగ్ లకు మారమ్మతులు చేయించి విద్యార్థులు చలి బారి నుండి కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అధికారులు స్పందించి సకాలంలో విద్యార్థులకు రగ్గులను పంపిణీ చేయాలనీ ఆయన కోరారు.

## గ్రామంలో ఘనంగా ఆదివాసీ నాయకపోడ్ భీమన్న కళ్యాణోత్సవాలు

**సూర్య, కమ్మర్పల్లి**



కమ్మర్ పల్లి మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఆదివాసీ నాయకపోడ్ ఆరాధ్య కుల దైవంట వంటి భీమన్న కళ్యా ణోత్సవం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శనివారం రోజున ఘనంగా గ్రామంలోని గల్లీ గల్లీలో భక్తి బజానాలతో ఊరేగింపు చేసి భీమన్న దేవాలయంకి చేరుకున్నారు మూడు రోజులతో జరిగే, ఈ పండుగ చివరి రోజున పెద్ద ఎత్తున అన్నా దాన పూజ కార్యక్రమాలు నిర్వహించి దీక్ష విరామించుకుంటారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు పెద్ది శ్రవణ్, సాయి కృష్ణ, శ్రీకాంత్, సృజన్, సాయి కృష్ణ, శ్రీకాంత్, సంఘ మరియు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## ప్రత్యేక చొరవ వల్లే పనులు ప్రారంభం

**సూర్య, మోర్తాడ్**

గత మూడు సంవత్సరాల కాలంగా రైల్వే బ్రిడ్జి నిర్మాణం నిర్లక్షానికి గురి అయ్యిందని, ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం అయ్యాయని బి. జె. పి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దోళ్ల గంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ని రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి పనులను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణంలో చాలా నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి, రైల్వే డివిజన్ అధికారులతో ఎప్పటి కప్పుడు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించే వరకు తీవ్రంగా శ్రమించినట్లు చెప్పారు. గత 6 నెలలుగా అధికారులు కార్యాలయాల చుట్టు తిప్పుకొన్నరన్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి బ్రిడ్జి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకొన్నందుకు వారికి గంగారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పట్టు పట్టి బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యేంత వరకు వదలలేదని పేర్కొన్నారు. నాణ్యతతో కూడుకున్న పనులు జరగాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు చెప్పడం జరిగిందన్నారు. గతంలో మత్తడి నిర్మించి క్రింది భాగంలో సిమెంట్ పైపులు వేయడం వల్ల వరద ప్రవాహానికి కొట్టుకుపోయా యన్నారు. ఇప్పుడు అలా కాకుండా పిల్లర్స్ పై స్లాబ్ వేసి దృఢంగా నిర్మాణ పనులు సాగేలా అధికారులు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తీగల రమేష్, బిజి. గంగారాం, గడ్డం శ్రీనివాస్, రామా గౌడ్, దేవేందర్, ఏలేటి సాయన్న, ఒల్లెం సంతోష్, బద్దం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడ ప్రాంత ప్రజలు శ్రీ చైతన్య విద్యాసంస్థను బహిష్కరించండి.

**- పిడిఎస్యు (ఎస్) - టి.ఎస్.పి విద్యార్థి సంఘాల విజ్ఞప్తి.**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (స్టూడెంట్) పిడిఎస్యు (ఎస్) తెలంగాణ స్టూడెంట్ పరిషత్ టి.ఎస్.పి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని సాయికిర్తి జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, టి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ., బాన్సువాడ మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు కార్పొరేట్ విద్యాసంస్థ అయిన శ్రీ చైతన్య విద్య సంస్థను బహిష్కరించాలని, ఈ విద్య సంస్థను ప్రజలు, విద్యార్థులు నమ్మవొద్దని, ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా ఈ విద్యాసంస్థలో మన ప్రాంత విద్యార్థులు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల్లో ఫీజులు, విద్యార్థులపై సిబ్బంది వేదింపులు ఈ విద్యాసంస్థలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని, కావున మన ప్రాంత ప్రజలు ఈ విద్యాసంస్థకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా బాన్సువాడ ప్రాంత ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఎందుకంటే బాన్సువాడ ప్రాంతంలో ఎక్కువ పెద్ద మొత్తంలో రైతు కుటుంబాలు ఉంటాయి. పూర్తిగా వ్యవసాయ పంటలపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ఈ విద్య సంస్థలో లక్షల రూపాయలు కట్టలేమని, మన విద్యార్థుల ప్రాణాలు నిలబెట్టుకోలేమని, కావున దయచేసి విద్యార్థులు వారి తల్లితండ్రులు అలోచించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ విద్యాసంస్థకి బాన్సువాడ లో ఎలాంటి అనుమతులు లేవు. కానీ అనుమతులు లేకుండానే అద్దెకు భవనాన్ని తీసుకొని కొనసాగింపు చర్యలు మొదలు పెడుతున్నారు. కావున ప్రజల వద్దకు వారు క్యాన్వాసింగ్ కోసం వచ్చినప్పుడు కానీ మీకు వారి నుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు కానీ వారిని తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు శివ కవి, కార్తీక్, సాయికుమార్, విట్టల్ టి.ఎస్.పి నాయకులు రాజు, కిరణ్, అశోక్ లు పాల్గొన్నారు.

## ఆలయ కోడెలకు వరిగడ్డి వితరణ చేసిన రైతు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో ఉన్న కోడెల ఆహారం కోసం మండలంలోని రామేశ్వర్ పల్లి కి చెందిన కందడి ప్రభాకర్ రెడ్డి శనివారం ట్రాక్టర్ వరిగడ్డిని ఆలయ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరిగడ్డిని కాల్చకుండా ఆలయానికి తీసుకువస్తే కోడెలకు ఆహారం లభిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా రైతు ప్రభాకర్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహ అధికారి పద్మ శ్రీధర్, ఆలయ సిబ్బంది ఉన్నారు.



## వ్యవసాయ కార్మికుల జీవన భృతి కోసం ఉద్యమం

**సూర్య, మోర్తాడ్**



గత ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకు జీవన భృతి కోసం ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకో వాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకొంటామని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం వ్యవసాయ కార్మికుల సదస్సు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఆందోళన కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో రామకృష్ణ మాట్లాడారు. వ్యవసాయ కార్మికుల జీవన భృతి కోసం జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మోర్తాడ్ లో వ్యవ సాయ కార్మికుల సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు సుమారు 60 లక్షల మందికి పైగా ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు రోజు వారి కూలి కరువయ్యిందని, కూలి పని దొరకక వేలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పని లభించక కడుపు చేత పట్టుకొని వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28 న మోర్తాడ్ తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికుల తో ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ధర్నా కార్యక్రమం లో మండలం పరిధి గ్రామాల వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి జి. కిషన్, ఎస్. సురేష్, సత్తెక్క, పోశెట్టి, సాయక్క, రమణి, పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే వివరాలు ఆన్లైన్ లో సక్రమంగా నమోదు చేయాలి

**- లింగంపేట్ ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



సమగ్ర కుటుంబ సర్వే వివరాలు తప్పులకు తావివ్వకుండా ఆన్లైన్ లో సక్రమంగా నమోదు చేయాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ కంప్యూటర్ ఆపరేటర్లకు సూచిం చారు.ఆయన శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని జీవదాన్ పాఠశాలలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదు చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆపరేటర్ రోజుకు 30 కుటుంబాల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని వారికి తెలిపారు.వీరి వెంట ఎంపీఓ మలహరి ఉన్నారు.

## బాధితులకు13,వెలు ఆర్థిక సాయం

**- మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని పెద్దారెడ్డి గ్రామంలో పెద్దమ్మగారి రవీందర్ రెడ్డి కిడ్నీ దయాలసిస్ ప్రాబ్లంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ శని వారం చరవాణిలో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం బాధితుడు పెద్దమ్మగారి రవీందర్ రెడ్డిని పరామర్శించి 5,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అలాగే కుమ్మరి నాగయ్య వాళ్ల భార్య కుమ్మరి సిద్దవ్వ అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకుని. ఆ కుటుంబానికి అధైర్య పడవద్దని మనో ధైర్యం కల్పించి 3,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. పూసల దినకర్ తండ్రి పూసల రామస్వామి చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ దినకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి. ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పించి 3,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. భైరం వజ్రమ్మ అనారోగ్యంతో బాధపతున్న విషయం తెలుసుకుని పరామర్శించి ఆసుపత్రి వైద్యం ఖర్చుల కొరకు 2,000 రూపాయ ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు గ్రామ అధ్యక్షులు యండి యాసిన్, యూత్ అధ్యక్షులు భైరం కృపానందం, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నారాగౌడ్, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష్, నీల పాండు, హాజీ పాషా, నోముల ప్రవీణ్, భైరం పద్మరావు, అమృతావు, ఆర్ల శ్రీనివాస్, కుర్మ రవి లక్ష్మీకాంతం, దశరథం, చంద్రబాబు పాల్గొన్నారు.